ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి నల్గొండ జిల్లా

శుక్రవారం 11-09-2026 | పేజీలు :08



## ఘనంగా చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి

మునుగోడు సెప్టెంబర్ 10(విజన్ ఆంధ్ర)



మునుగోడు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో గురువారం రోజునచాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి ఆయా పార్టీల మండల నాయకులు ఘనంగా నిర్వహించారు, అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ. చాకలి ఐలమ్మ చేసిన సేవలు మరువలేనని కొనియాడారు,ఈ కార్యక్రమంలో. బిజెపి కార్మిక విభాగం లేబర్ సెల్ జిల్లా కో కన్వీనర్ మాదగోని నరేందర్ గౌడ్,రజక సంఘంమండల అధ్యక్షులు సత్తయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నారెడ్డి,మాల మహానాడు జిల్లా నాయకులు ముచ్చపోతుల నర్సంహ్మా,సైదులు, రాజేందర్, తదితరులు,పాల్గొన్నారు.

## కేసీఆర్ ను విమర్శించే స్థాయి
# రేవంత్ రెడ్డికి లేదు

**సీఎం రేవంత్ రెడ్డి , డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు**

**ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలు ఎక్కడ?**

**రాష్ట్రంలో కరెంటు కోతలు, ఎరువుల కష్టాలు**

**స్పీకర్ కు దళితులపై ప్రేమ ఉంటే దళిత బంధును అమలు చేయాలి**

**తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్**



**అడ్డగూడూరు, సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర):**
తెలంగాణ ప్రతిష్టను, అసెంబ్లీ ప్రతిష్టను దిగజార్చే విధంగా ప్రతిపక్షాలపై నింధలు వేస్తూ ప్రజలను మభ్య పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం అడ్డగుడూరు మండలంలోని అజీంపేటలో బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు లింగాల అశోక్ గౌడ్ తండ్రి లింగాల యాదయ్య గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రతిపక్షం ప్రజల పక్షంగా మాట్లాడి ప్రశ్నించి పోరాటం చేయాలని అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఏడు రోజులు ముక్తకంఠతో ప్రజలతో మమేకమై కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు, 13 డీక్లరేషన్లు, 420హామీలు ఎక్కడ అని అన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ టీ షర్ట్ ధరించి పార్లమెంట్లకు వెళ్ళోచ్చు కానీ తెలంగాణలో మాత్రం ఎమ్మెల్యేలు నల్ల టీ షర్టు ధరించి అసెంబ్లీకి వస్తే అడ్డుకోవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటుకు నోటుకు దొంగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను విమర్శించే స్థాయి లేదని ఆయన ఖాళీ గూటికి కూడా సరిపోవని అన్నారు. తెలంగాణ రాష్ట్రం గత పది సంవత్సరాలు అభివృద్ధిలో ముందుకు సాగితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని అప్రతిష్టపాలు చేసి, అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత రేవంత్ రెడ్డికి, ఆయన మంత్రి వర్గానికే దక్కిందన్నారు. రాష్ట్రంలో కరెంటు కోతలు, ఎరువుల కష్టాలు, పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా కాంగ్రెస్ నేతలు రాష్ట్రాన్ని అద్వానంగా తయారు చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ బయట రోడ్డు మీద నిరసన తెలిపితే స్పీకర్ కు సంబంధం ఏమిటని, లేని అధికారాలను, మహిళా పోలీసులను అడ్డం పెట్టుకొని రేవంత్ రెడ్డి రాజ్యాంగ విలువలను దిగజారుస్తున్నారని విమర్శించారు. చదువు సంస్కారం లేని వాళ్ళు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు మంత్రులు అయ్యారని (మిగతావార్త 2వ పేజీలో )

# నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలి





## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

భువనగిరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10 విజన్ ఆంధ్ర: గురుకుల విద్యార్థినుల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం, పరి శుభ్ర మైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని ఆదేశిం చారు. గురువారం మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినుల సంఖ్య, పాఠశాల, ఇంటర్మీడియట్ తరగతుల్లో చదువుతున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హాజ రును పరిశీలించారు.అనంతరం స్టోర్‌రూమ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ ఆహార పదార్థాల నాణ్యత, గడువు తేదీలు, నిల్వ పరిస్థితులను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థినులకు నాణ్యమైన, పౌష్టికా హారం అందించాలని, ఆహార పదార్థాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు.జాతీయ స్థాయి సైయిలింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని ఈశ్వతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. అంతర్జాతీయ స్థాయి లో సైయిలింగ్‌లో రాణించాలన్న ఆమె లక్ష్యాన్ని తెలుసుకుని అభినందిం చారు. ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించడంతోపాటు అవసరమైన శిక్షణ, సదుపాయాలు, సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో డీసీవో మాధవి, సంబంధిత అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10 విజన్ ఆంధ్ర**



చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని... వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో వర్ధంతి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి అని అన్నారు.తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమం జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి సుబ్బారెడ్డి వివిధ కుల సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అద్దె చెల్లించలేదని తహసిల్దార్ కార్యాలయానికి తాళం

**పాలకవీడు, సెప్టెంబర్10 (విజన్ ఆంధ్ర):**



తమకు చెల్లించాల్సిన భవనం అద్దె చెల్లించడం లేదని తహసీల్దార్ కార్యాలయానికి తాళం వేసిన సంఘటన సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలో గురువారం చోటుచేసుకుంది. 2016లో సూర్యాపేట జిల్లాలో పాలకవీడు మండలం నూతనంగా ఏర్పడింది. అక్కడ ప్రభుత్వ కార్యాలయ భవనం లేకపోవడంతో అప్పటి నుంచి ప్రభుత్వం అద్దె భవనంలో కార్యాలయాలను నిర్వహిస్తోంది. అందులో భాగంగానే తహసీల్దార్ కార్యాలయాన్ని అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం ప్రతి నెల రూ.13,800 అద్దె చెల్లించాల్సి ఉంది. అయితే గత రెండు సంవత్సరాలుగా అద్దె చెల్లించడం లేదని, ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక భవనం యజమాని కసిరెడ్డి జనార్దన్రెడ్డి కార్యాలయానికి తాళం వేశారు. ఈ నెల 19వ తేదీకి రెండు సంవత్సరాలు పూర్తవుతుందని, ప్రతి నెలా అద్దె చెల్లిస్తామని చెప్పినా చెల్లించడం లేదని ఆయన తెలిపారు. అలాగే రెండేళ్లకు ఒకసారి ఐదు శాతం అద్దె పెంచుతామని చెప్పినా పెంచడం లేదని, ఈ విషయాన్ని ఎవరికి చెప్పినా అద్దె చెల్లించకుండా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి చేసేదేమీ లేక తహసీల్దార్ కార్యాలయానికి తాళం వేసినట్లు భవనం యజమాని తెలిపారు.

## సర్వారం మేజర్‌పై అర్ధరాత్రి హైడ్రామా

### సాగునీటి కోసం రైతుల మధ్య ఘర్షణ వాతావరణం

### జోక్యం చేసుకున్న పోలీసులు

**గరిడేపల్లి, సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర):**



సాగునీటి పంపిణీ విషయంలో రైతుల మధ్య నెలకొన్న వివాదం బుధవారం అర్ధరాత్రి ఉద్రిక్తతకు దారితీసింది. గరిడేపల్లి మండలంలోని సర్వారం మేజర్ కాలువకు గండి పెట్టే ప్రయత్నాన్ని మరో వర్గం రైతులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. కోదాడ--మిర్యాలగూడ జాతీయ రహదారిపై కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.సర్వారం గ్రామానికి చెందిన కొందరు రైతులు తమ పంటలకు సాగునీరు అందించేందుకు మేజర్ కాలువకు గండి పెట్టేందుకు ప్రయత్నించగా, లక్ష్మీపురం గ్రామానికి చెందిన రైతులు దీనిని అడ్డుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అదే సమయంలో రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అక్కడికి చేరుకోవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఇరువర్గాల రైతులను పోలీసులు మందలించి అక్కడి నుంచి పంపించివేశారు. పోలీసులు సకాలంలో జోక్యం చేసుకోకపోతే పెద్ద ఘర్షణ జరిగే అవకాశం ఉండేదని స్థానికులు చెబుతున్నారు.

**గ్రామాల మధ్య చిచ్చు పెడుతున్న సాగర్ నీరు,,**

చెరువులను నింపేందుకు ప్రభుత్వం సాగర్ నీటిని విడుదల చేసినప్పటికీ, నీటి పంపిణీపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో రైతుల మధ్య వివాదాలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువులు నింపేందుకు విడుదల చేసిన నీటిని కొందరు రైతులు తమ పంట పొలాలకు మళ్లించుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో మేజర్లు, మైనర్ల ద్వారా దిగువ గ్రామాలకు చేరాల్సిన సాగునీరు అందడం లేదని రైతులు వాపోతున్నారు.పునుగోడు గ్రామంలోని చెరువు నిండు కుండలా మారగా.గరిడేపల్లి చెరువు మాత్రం నీరు లేక వెలవెలబోతోందని స్థానికులు చెబుతున్నారు. కొన్ని గ్రామాల్లో చెరువులకు నీరు చేరకపోవడంతో భవిష్యత్తులో భూగర్భ జలాలు పడిపోయి తాగునీటి సమస్య కూడా తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**రాజకీయ జోక్యంపై ఆరోపణలు..**

కొన్ని గ్రామాల్లో చెరువులు నిండిన తర్వాత కూడా రాజకీయ నాయకుల జోక్యంతో కాలువలకు గండ్లు పెట్టి నీటిని పంట పొలాలకు మళ్లిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఫీడర్ ఛానళ్లు ఉన్నప్పటికీ దిగువ గ్రామాల్లోని చెరువులు నిండడం లేదని ప్రజలు అంటున్నారు. రాజకీయ జోక్యం కారణంగా నీటి పంపిణీపై ఇరిగేషన్ అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయలేకపోతున్నారనే విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి.

**ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి..**

సాగర్ నీటిని కేవలం చెరువులు నింపేందుకే వినియోగించేలా ఇరిగేషన్ అధికారులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. మేజర్లు, మైనర్ల ద్వారా నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షించి అన్ని గ్రామాల చెరువులకు సమానంగా నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పోలీస్ వాలంటీర్ గా నియామకం

**బీబీనగర్, సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర)**




పోలీస్ స్టేషన్లో పోలీస్ వాలంటీర్ గా బీబీనగర్ వయోవృద్ధుల సమస్యల కొరకు మండల వృద్ధుల సంక్షేమం కొరకు పోలీస్ స్టేషన్లో వాలెంటైర్ సభ్యులుగా వయోవృద్ధ తరుపున మాట్లాడడానికి మండల వాలెంటైర్ నియమించడం జరిగినది పోలీస్ వాలంటరీ సభ్యులుగా శ్రీ కాసుల సత్యనారాయణ గౌడ్, కీసరి లింగారెడ్డి, బండారి ఆగమయ్య గౌడ్, పాము కుంట్ల జీవనజ్యోతి , కమిటీ సభ్యులుగా నియమించడం జరిగినది కాబట్టి మండల వయోవృద్ధులకు ఏమైనా సమస్యలు ఉన్నచో ఇట్టి కమిటీని సంప్రదించగలరని మనవి చేస్తున్నాము .

## చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

**చిట్యాల, సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర);**



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో రజక సంఘం అధ్యక్షుడు గోలి కిష్టయ్య ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి నరసింహ, రజక సంఘం ప్రధాన కార్యదర్శి గుండెపూరి చంద్రయ్య, ఉపాధ్యక్షులు గోలి నరసింహ, వార్డు సభ్యులు చిరుగోని శ్రీశైలం, లోడే చిరంజీవి, ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, దేశబోయిన మంజుల, మల్లేష్, చింతకింది వెంకటేష్, మహంకాళి కుమారస్వామి, గ్రామ నాయకులు చీమల వీరేశం, వెల్ది రాఘవరెడ్డి, ఏనుగు సుధాకర్ రెడ్డి, దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాతి శ్రీనివాస్, కాటం సత్తయ్య, సుర్కంటి మోహన్ రెడ్డి, ఆరూరి శ్రీనివాస్, దేశబోయిన నరసింహ, అంతటి రాజు, అంశాల శ్రవణ్ కుమార్, రజక సంఘం కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాములు, గోలి ఆంజనేయులు, రజక సంఘం నాయకులు గోలి శంకరయ్య, గోలి నరసింహ, గోలి దుర్గయ్య, గోలి సాయికిరణ్, గోలి అరవిందు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ ఎత్తివేసి సభకు అనుమతించాలి

**తుంగతుర్తి, సెప్టెంబర్ 10 ( విజన్ ఆంధ్ర )**



గత మూడు రోజులుగా జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో ప్రజా సమస్యలను చర్చించకుండా ప్రభుత్వం ప్రజాధనాన్ని వృథా చేస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య విమర్శించారు.ఎలాంటి కారణం లేకుండా బీఆర్ఎస్ శాసనసభ్యులను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే సస్పెన్షన్‌ను ఎత్తివేసి ఎమ్మెల్యేలను సభకు అనుమతించాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉంటే ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తారనే భయంతోనే వారిని సభకు దూరంగా ఉంచుతున్నారని ఆయన ఆరోపించారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు, నిషేధిత జాబితా 22-ఏలో అక్రమంగా చేర్చిన భూముల అంశాలను సభలో ప్రశ్నిస్తారనే ఉద్దేశంతోనే ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు.కేసీఆర్ మరణాన్ని కోరుకుంటున్నట్లు బహిరంగంగా వ్యాఖ్యానించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై చర్యలు తీసుకోవడంతో పాటు, ఆయన సభ్యత్వాన్ని రద్దు చేసి అనర్హత వేటు వేయాలని సీతయ్య డిమాండ్ చేశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్దకు అక్రమంగా చొచ్చుకెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన వారిపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసులు పక్షపాత వైఖరిని విడనాడి అందరికీ సమానంగా చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. అధికార పార్టీకి ఒక చట్టం, ప్రతిపక్షానికి మరో చట్టం ఉండకూడదని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని సీతయ్య కోరారు. కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఆయన నాయకత్వంలో సాగిన పోరాటం ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్న విషయాన్ని ప్రజలు మరువరని అన్నారు.భవిష్యత్తులో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరిగి తీసుకురావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్, మండల నాయకులు గుడిపాటి వీరయ్య, గోపగాని వెంకన్న, తాళ్లపల్లి యాకయ్య, మల్లెపాక రాములు, గడ్డం సోమేశ్, పాలడుగు జలంధర్, బొజ్జ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి

**నడిగూడెం, సెప్టెంబర్10 (విజన్ఆంధ్ర):**



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన చారిత్రాత్మక వీర తెలంగాణ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర మరువలేనిదని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొరట్ల శ్రీనివాస్ కొనియాడారు. నడిగూడెం మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొరట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ. .పాలకుర్తిలో ఐలమ్మ కౌలుకు తీసుకున్న భూమిలోని పంటను నాటి దొరలు, గడీల పాలకులు ధ్వంసం చేయాలని చూసినప్పుడు ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ నేతలు ఆమెకు వెన్నుదన్నుగా నిలిచారని గుర్తుచేశారు. భీంరెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి తదితర విప్లవ నాయకులు ఐలమ్మకు అండగా నిలబడి, దొరల గూండాలను ఎదిరించి పంటను రక్షించి ఇంటికి చేర్చారని తెలిపారు. ఆ కక్షతోనే దొరలు ఆమె ఇంటిని సైతం తగులబెట్టారని, అయినప్పటికీ ఆమె వెరవక తుదివరకు పోరాడారని వివరించారు.అనంతరం సీపీఎం మండల కార్యదర్శి బెల్లగూడ సత్యనారాయణ మాట్లాడుతూ... నాటి పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ, ఐలమ్మ ఆశయాల సాధన కోసం ప్రజా ఉద్యమాల్లో అందరూ ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఏనుగుల వీరాంజనేయులు, తంగేళ్ల లింగయ్య, తంగెళ్ల సైదులు, కొరట్ల వినయ్, మండవ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తెగువకు చిట్యాల ఐలమ్మ ప్రతీక

**చిట్యాల సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర)**



తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల (చాకలి) ఐలమ్మ అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రుద్రారపు పెద్దులు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో జరిపిన చిట్యాల ఐలమ్మ, విద్యుత్ పోరాట అమరుడు సత్తెనపల్లి రామకృష్ణ వర్ధంతి సభకు వారు హాజరై మాట్లాడారు. దొరలు, భూస్వాములు, నిజాం నవాబు రజాకారు మూకలు చేసే అరాచకాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు నాయకుల సహకారంతో ఐలమ్మ పోరాడితే, ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ పోరాటంలో పోలీసు కాల్పుల్లో తీవ్రంగా గాయపడి మరణించిన రామకృష్ణ ప్రజల కోసం ప్రాణాలు అర్పించారని కొనియాడారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అక్కెనపల్లి నాగయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు ఐతరాజు యాదయ్య, పాలమాకుల అర్జున్, బీఆర్ఎస్ మండల నాయకులు పొన్నం లక్ష్మయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు కత్తుల లింగస్వామి, అరూరి శ్రీను, బొడ్డు బాబురావు, అమరోజు రాములు, ఐతరాజు సైదులు, వెంకట్రాములు, అంజయ్య, దూదిగామ సత్తమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కురుమళ్ల గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఐతరాజు నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, సీపీఎం గ్రామ కార్యదర్శి బెజ్జం మల్లయ్య, రజక సంఘం ఉపాధ్యక్షుడు నడపరాజు వెంకటరాములు, చెరుకు శంకర్, గుత్త రవీందర్ రెడ్డి, ఐతరాజు పెద్ద నరసింహ, చెరుకు అండాలు, నిర్మల, సాగర్ల సీతమ్మ తదితర మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్తాం

**నడిగూడెం, సెప్టెంబర్ 10విజన్ఆంధ్ర):**



లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే ద్వారా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి తెలిపారు.గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన భూభారతి రీసర్వే అవగాహన సదస్సులో భాగంగా సూర్యాపేట జిల్లా ఎల్ఎస్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సోను సాహెబ్ ఆధ్వర్యంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఆయనకు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా సర్వేయర్లు మాట్లాడుతూ..ప్రస్తుతం అమల్లో ఉన్న కమిషన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని,నెలకు 30 వేల రూపాయలు గౌరవ వేతనం చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సర్వే విధుల్లో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించి తమకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.వినతిపత్రం స్వీకరించిన మొక్క బిక్షపతి సానుకూలంగా స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో సర్వేయర్ల సేవలు కీలకమైనవని, వారి సమస్యలను త్వరలోనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు లైసెన్స్‌డ్ సర్వేయర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ నేత కుటుంబానికి ఆర్థిక సాయం

**నడిగూడెం, సెప్టెంబర్ 10 (విజన్ఆంధ్ర):**



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బీజేపీ నడిగూడెం మాజీ మండల ఉపాధ్యక్షులు షేక్ లతీఫ్ కుటుంబాన్ని స్థానిక బీజేపీ మండల కమిటీ నేతలు పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేసి, అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ మండల కమిటీ ఆధ్వర్యంలో,పది వేల రూపాయలు,ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ పటిష్టత కోసం నిరంతరం, అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలు, నాయకుల కుటుంబాలను బీజేపీ ఎల్లప్పుడూ ఆదుకుంటుందని స్పష్టం చేశారు. లతీఫ్ కుటుంబానికి భవిష్యత్తులోనూ పార్టీ తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు రౌత్ కళ్యాణ్, కేశగాణి పాపయ్య, మండల ఉపాధ్యక్షులు బీరవెల్లి గోపాల్ రెడ్డి, మామిడి రామకృష్ణ, ముప్పా నరసింహారావు, మాజీ మండల అధ్యక్షులు దున్న సతీష్, మండల యువమోర్చా అధ్యక్షులు చెన్నకేశ గోపాలకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిలకా బాలకృష్ణ, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి బండారు శోభారాణి పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు తాళ్లూరి రామకృష్ణ, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు రౌత్ వీరేంద్ర వర్మ, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు దుస్సా గోపి, నాయకులు రెడ్డిపల్లి రాముడు, గుండోజు ఉపేందర్, వట్టికూటి రమేష్, గంధం గురుస్వామి తదితరులు పాల్గొని మృతుడి కుటుంబానికి సంతాపం తెలిపారు.

## ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్నబుసిరెడ్డి

**నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,సెప్టెంబర్10విజన్ ఆంధ్ర);**



నాగార్జునసాగర్ నియోజకవర్గం,నిడమనూరు మండలం,నందికొండ వారి గూడెం,గోపువారి గూడెం గ్రామపంచాయతీ ప్రజల ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి, వార్డు మెంబర్ పోలోజు రమేష్ చారి,తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ రెడ్డి,సీనియర్ నాయకులు మేరెడ్డి సత్యనారాయణ రెడ్డి,వార్డు మెంబర్ శ్యాం సుందర్ రెడ్డి,గోపు సంవర్ధన్ రెడ్డి,తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,బూర శ్రీకాంత్,గోపు మధుసూదన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,మహిధర్ రెడ్డి,బొల్లెపల్లి రమేష్ గౌడ్, ఐతగోని వెంకన్న గౌడ్,కొంపెల్లి అజయ్ గౌడ్,కొండా జానయ్య గౌడ్,సందీప్,శివ వెంకట్ రెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి, కోటిరెడ్డి, సైదులు,కొంపెల్లి శ్రీనివాస్ గౌడ్, శశిధర్ రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి,జానపాటి కోటేష్ యాదవ్,కొప్పుల సోమయ్య, అలుగుబెల్లి ఆదిరెడ్డి,వైడిఆర్ బిపిఆర్ అధ్యక్షులు గడ్డం సజ్జన్ మరియు గోపువారిగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**నల్లగొండ, సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర)**




అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఏబీవీపీ మహాత్మా గాంధీ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి వ్యతిరేక విధానాలకు నిరసనగా పరిపాలన భవనం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం యూనివర్సిటీ సమస్యలపై ఉపకులపతి ప్రొ. ఖాజా అల్తాఫ్ హుస్సేన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఛత్రపతి చౌహాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీల అభివృద్ధి విషయంలో మొండి వైఖరి అవలంబిస్తూ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. సరైన నిధులు విడుదల చేయకపోవడం, ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడం, సంవత్సరాలుగా సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులుగా కొనసాగుతున్న కోర్సులను రెగ్యులర్ చేయకపోవడం, యూనివర్సిటీ ఫిక్స్‌డ్ డిపాజిట్లను కాజేయాలని కుట్ర పన్నుతోందని విమర్శించారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని యూనివర్సిటీలకు సరిపడా నిధులు విడుదల చేయాలని, ఖాళీలను భర్తీ చేయాలని, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలని, ఫిక్స్‌డ్ డిపాజిట్లను స్వాధీనం చేసుకోవాలనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కార్యదర్శి మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శంకర్, స్టేట్ టెక్నికల్ సెల్ కో కన్వీనర్ నగేష్, స్టేట్ స్పోర్ట్స్ కో కన్వీనర్ అజయ్, స్టేట్ హాస్టల్స్ కో కన్వీనర్ సంపత్, స్టేట్ యూనివర్సిటీస్ కో కన్వీనర్ మౌనేష్, రాజేష్, గణేష్, మల్లికార్జున్, సాయి, సిద్దు, సిరి చందన, శివాని తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ గడ్డిపల్లి మోడల్ స్కూల్లో వినాయక చవితి వేడుకలు

**గరిడేపల్లి సెప్టెంబర్ 10 విజన్ ఆంధ్ర**




గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి పీఎం శ్రీ గడ్డిపల్లి మోడల్ స్కూల్లో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో మట్టి గణపతి విగ్రహాలను విద్యార్థులు స్వయంగా తయారు చేశారు. అనంతరం మట్టి గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వినాయకుడి విశిష్టతను వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. ప్రసన్న కుమారి మాట్లాడుతూ.. విఘ్నాలను తొలగించే ఆదిగణపతిని భక్తిశ్రద్ధలతో పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. విద్యార్థులు గణపతి ఆశీస్సులతో సంకల్పసిద్ధి, మంచి బుద్ధి, విద్యలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మట్టి విగ్రహాల తయారీ ద్వారా పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు మంచి సందేశం అందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్ కుమార్, శైలజ, వెంకటేశ్వర్లు, వీరభద్రం, విష్ణువర్ధన్, డాక్టర్ కందుల శివకృష్ణ, డాక్టర్ శ్రవణ్ కుమార్, దామ్లా, శాంతిప్రియ, శేఖర్,భూలక్ష్మి, నవాబ్ ప్రమీల, పార్వతి పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి

**నల్గొండ, సెప్టెంబర్ 10 విజన్ ఆంధ్ర**

నల్గొండ పట్టణ కేంద్రంలో సాగర్ రోడ్ లో గల విగ్రహం వద్ద బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. భూమికోసం ఉద్యమించిన గొప్ప నాయకురాలు చాకలి ఐలమ్మ ఆరోజు దొరవారికి రజాకార్లకు వ్యతిరేకంగా ఉద్యమించిన గొప్ప నాయకురాలు తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన గొప్ప వీరవనిత అని అని కొనియాడారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చీర పంకజ్ యాదవ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే రాజు బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి పగల కృష్ణ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యం చాకలి ఐలమ్మ

**మేళ్లచెరువు, సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర):**



మేళ్లచెరువు మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు కామ్రేడ్ చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి వట్టేపు సైదులు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భారత చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన మహత్తర పోరాటమని అన్నారు. ఈ పోరాటంలో మట్టిలో మాణిక్యంలా వెలిగిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు.సామాన్య వృత్తిదారుల కుటుంబంలో జన్మించిన ఐలమ్మ అన్యాయం, వెట్టిచాకిరీ, శ్రమదోపిడీకి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారని తెలిపారు. భూస్వామ్య వ్యవ స్థలో పేదలు, రైతులు, కూలీలు, వృత్తిదారులు తీవ్ర దోపిడీకి గురయ్యే వారని, దొరల గడీల వద్ద ఉచితంగా వెట్టిచాకిరీ పనులు చేయాల్సి వచ్చే దని పేర్కొన్నారు.ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా ఐలమ్మ ఆత్మగౌరవంతో ఎదిరించి, భూస్వామి విసునూరు రామచంద్రారెడ్డి ఆధిపత్యాన్ని సవాల్ చేశారని చెప్పారు. కమ్యూనిస్టుల సహకారంతో తన భూమిని సాధించుకున్న ఆమె పోరాటం వ్యక్తిగత హక్కు కోసం ప్రారంభమై, అణగారిన ప్రజల ఆత్మగౌరవ పోరాటంగా మారిందన్నారు.తెలంగాణ రైతాంగ పోరాటం వెట్టిచాకిరీ నిర్మూలనకు, భూ సంబంధమైన మార్పులకు పునాది వేసిందని తెలిపారు. ఈ పోరాటంలో వేలాది మంది అమరులయ్యారని, లక్షల ఎకరాల భూమి పేదలకు దక్కిందని, సుమారు రెండు వేల గ్రామాల్లో ప్రజా పాలనకు సంబంధించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలు ఏర్పడ్డాయని వివరించారు.ఐలమ్మ జీవితం కేవలం నాటి చరిత్ర మాత్రమే కాదని, నేటి తరానికి అన్యాయాన్ని ప్రశ్నించే స్ఫూర్తి అని వట్టేపు సైదులు అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం, ప్రజా సంఘాల మండల నాయకులు పాల్గొన్నారు.

## భూభారతి భూ రీ సర్వే పక్రియ

**బీబీనగర్, సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర)**

మహాదేవపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూభారతి భూ రీ సర్వే పక్రియ గురువారం రోజు డిప్యూటీ కలెక్టర్ క్రిథిక మేడం పర్యవేక్షించారు. సర్వేలో మండల సర్వేయర్ శివకుమార్ , ఆర్ఐ ఎండి జాంగిర్, సర్వేయర్లు మార్గం ఉమామహేష్, సింగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి రికార్డ్ అసిస్టెంట్ జ్యోతి కలిసి సర్వే నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్ వార్డు సభ్యులు మునిగల కృష్ణ గ్రామ పెద్దలు ఆకుల శ్రీనివాస్, వెంగళ కృష్ణారెడ్డి, దండెం కృష్ణ, దండెం రవీందర్ ఆకుల వేణు ప్రసాద్, చెవుల నరేందర్ రెడ్డి ,ఎండి చానూర్, ఎండి మున్నా తదితరులు పాల్గొన్నారు.



## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**నడిగూడెం, సెప్టెంబర్10(విజన్ఆంధ్ర):**



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి అండర్14, అండర్17 క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు.మండల విద్యాధికారి వనం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కోదాడ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తిరుపతమ్మ సుధీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ చిత్రపటానికి, పాఠశాల దాత కొల్లు పాపయ్య చౌదరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం స్థానిక ఎస్ఐ తేజస్విని, సర్పంచ్ దున్నా శ్రీనివాసులతో కలిసి క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయిస్తోందన్నారు. విద్యార్థులు ఇక్కడి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికై మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో నియోజకవర్గంలో క్రీడాకారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రఘు శ్రీదేవి, క్రీడా పోటీల కన్వీనర్ నవీన్, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థి క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 10 విజన్ ఆంధ్ర**



భూస్వామ్య దోపిడీకి, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం ఉద్యమించిన వీరవనిత చిట్యాల ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో మండల రజక సంఘం, పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. నాయకులు మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మకు ప్రత్యేకమైన స్థానం ఉందని పేర్కొన్నారు. భూస్వామ్య, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటం తెలంగాణ సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షుడు ఐతరాజు భిక్షపతి, గౌరవ అధ్యక్షుడు చేరాల ప్రకాష్, పోచంపల్లి పట్టణ రజక సంఘం అధ్యక్షుడు చేరాల నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి లింగాల మధుతో పాటు చేరాల లింగయ్య, గోరుగంటి రవీందర్, గరిసె జంగయ్య, లింగాల సురేష్, యంజాల కృష్ణ, ఇబ్రహీంపట్నం అంజయ్య, చింతల ఉపేందర్, బండిరాల సుశీల, లింగాల శ్రీనివాస్, గోరుగంటి దశరథ, గోరుగంటి శ్రీనివాస్, ఎంజాల నగేష్, ఎర్రబోతు మహేష్, చింత కింది సురేష్, కలుకూరి పాండు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**యాదగిరిగుట్ట,సెప్టెంబర్ 10(విజన్ఆంధ్ర)**



మండలంలోని గొల్లగుడిసెలు గ్రామానికి చెందిన చుక్కల చందయ్య యాదవ్ ఇటీవల మృతిచెందడంతో ఆయనకుటుంబాన్ని గురువారం యాదగిరిగుట్ట మాజీ పీఏసీఎస్‌చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి రూ.8 వేల ఆర్థికసాయం అందజేశారు.

## శాస్త్రీయ సాగు పద్ధతులతో కంది పంటలో అధిక దిగుబడి

**నాంపల్లి, సెప్టెంబర్, 10(విజన్ ఆంధ్ర):**



మండలంలోని దేవత్ పల్లి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కంది పంటపై పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బండారు శివ రైతులకు కంది పంట సాగులో చేపట్టాల్సిన ఆధునిక యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణ మరియు అధిక దిగుబడుల సాధనపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రైతులకు సరైన విత్తన ఎంపిక, విత్తే సమయం, సరైన మొక్కల సాంద్రత, కలుపు యాజమాన్యం, సమతుల్య ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం తదితర అంశాలపై వివరించారు. ముఖ్యంగా కంది పంటలో శనగపచ్చ పురుగు, మారుకా మరియు కాయ తొలుచు పురుగు వంటి ప్రధాన చీడపీడలను గుర్తించే విధానం, సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి తెలిపారు. రైతులు పంట పొలాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, చీడపీడల ఉధృతి ఆధారంగా మాత్రమే అవసరమైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. శాస్త్రీయ సాగు పద్ధతులను పాటించడం ద్వారా కంది పంటలో అధిక దిగుబడులతో పాటు మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంది రైతు మాడెం యాదయ్య, గ్రామ సర్పంచ్ ముడిగొండ యేసు, ఉప సర్పంచ్ జక్కులసత్యనారాయణ,వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్,బీటీ యమ్ రమేష్ మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం..

**నూతనకల్, సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర)**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ఆత్మహత్యల పై మన కథనాన్ని మార్చుకుందాం, జీవితం కోసం ప్రతిజ్ఞ, ఆత్మహత్య నివారణ ప్రతిజ్ఞలో మాతో కలిసి పాల్గొనండి అని మండల వైద్యాధికారి కీసర ఆశ్రిత రెడ్డి గురువారం ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమనలో ప్రతి ఒక్కరికి ఒక ప్రాణాన్ని కాపాడే శక్తి ఉందని, కొన్నిసార్లు సరైన సమయంలో ఒకరి మాట వినడం వారి పరిస్థితిని గమనించడం లేదా వారికి అండగా నిలవడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడవచ్చని,మానసిక ఆరోగ్యం సమస్యలు వయసు నేపథ్యంతో సంబంధం లేకుండా ఎవరికైనా ఎదురు కావచ్చని,ఒంటరిగా ఉన్నామని లేదా సాయం అడగడానికి భయపడుతున్నామని భావించడం వల్ల చాలామంది తమ బాధను మౌనంగా భరిస్తున్నారు.ఈ ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా మనమంతా కలిసి ఎవరితో అత్యంత కష్టమైన సమయాలను ఒంటరిగా ఎదుర్కోకుండా ఉండేలా ఒక సహాయక సమాజాన్ని నిర్మించడాన్ని ప్రతిజ్ఞ చేద్దామని పేర్కొన్నారు. ప్రతి ప్రాణానికి విలువనిచ్చి అందరికీ శ్రద్ధతో కూడిన సహాయక వాతావరణంలో ఏర్పరచడానికి నా వంతు కృషి చేస్తాను, ఆత్మహత్యలు, మానసిక ఆరోగ్యం గురించి భయం అపోహలు,మౌనం తగ్గేలా బహిరంగంగా, సున్నితంగా మాట్లాడుతానని భావోద్వేగ బాధ లేదా పుస్తములో ఉన్న వారి మాటలను సానుభూతితో ఎటువంటి తీర్పు లేకుండా వింటాను భావోద్వేగ బాధకు సంబంధించిన సంకేతాలను తీవ్రంగా పరిగణించి ఇబ్బందుల్లో ఉన్నవారు సమయానికి సహాయం, మద్దతు పొందేలా ప్రోత్సహిస్తాను,నేను భావోద్వేగ బాధను ఎదుర్కొంటున్నప్పుడు, ఆత్మహత్యకు సంబంధించిన ఆలోచనలు వచ్చినప్పుడు మౌనంగా బాధపడకుండా . నేను విశ్వసించే శక్తిని సంప్రదించి వృత్తిపరమైన సాయం కోరుతాను.మనమంతా కలిసి ఆత్మహత్యలపై ఉన్న కథనాన్ని మౌనం నుంచి సంభాషణ వైపు అపోహల నుంచి మద్దతు వైపు నిరాశ నుంచి ఆశ వైపు మన నిర్ణయాన్ని మార్చుకుందాం అని పేర్కొన్నారు.మీకు లేదా మీకు తెలిసిన ఎవరికైనా మాట్లాడాల్సిన అవసరం ఉంటే టెలి -మానస్ 14416 -టోల్ ఫ్రీ నెంబర్ 24/6 అందుబాటులో ఉంటుందని వారు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బోర్లు ఎండిపోయాయి కృష్ణా నీళ్లపై ఆధారమైంది!

**భువనగిరి సెప్టెంబర్ 10(విజన్ ఆంధ్ర):**



బోయవాడ పాఠశాలలో తాగునీటి కష్టాలు వర్ణనాతీతం అని 23వ వార్డ్ కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండుగవేళ వీధి లైట్లు లేవు అని,వీధులన్నీ శుభ్రం చేసేందుకు డోజర్ కీ డ్రైవర్ లేదు అని,మున్సిపల్ సాధారణ సర్వ సభ్య సమావేశంలో కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ ప్రత్యామ్నాయ నీటి ప్రణాళికకు డిమాండ్ చేశారు.భువనగిరి మున్సిపల్ పట్టణంలో మంచినీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ప్రణాళిక అవసరమని 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ అన్నారు. గురువారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆమె 23 వ వార్డులో ఉన్న సమస్యలను ప్రస్తావించారు.బోయవాడ పాఠశాలలో బోరు ఎండిపోవడంతో విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. హైదరాబాద్ నుంచి కృష్ణా జలాల సరఫరాలో అంతరాయం ఏర్పడితే వారం రోజుల వరకు నీటి సరఫరా నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. గతంలో మాదిరిగా బోర్ల ద్వారా సంపులను నింపి ట్యాంకర్లతో నీటిని సరఫరా చేసే ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వినాయక చవితి, బతుకమ్మ పండుగల నేపథ్యంలో పారిశుధ్య పనులకు అవసరమైన మున్సిపల్ డోజర్‌కు డ్రైవర్‌ను వెంటనే నియమించాలని కోరారు. బోనాల సందర్భంగా కోట మైసమ్మ ఆలయానికి లైట్లు ఏర్పాటు చేయాలని ముందుగానే కోరినా, కేవలం ఒక లైట్, ఒక మైక్ కూడా పెట్టలేదని విమర్శించారు. తాగునీరు, పారిశుధ్యం, పండుగల సౌకర్యాలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని బర్రె పూజిత జహంగీర్ డిమాండ్ చేశారు.

## కోట బక్కయ్య మృతి బాధాకరం

**మునగాల, సెప్టెంబర్10 (విజన్ ఆంధ్ర)**



కోట బక్కయ్య మృతి బాధాకరం మని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి తండ్రి కోట బక్కయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి గురువారం మునగాల మండలం నరసింహులగూడెం గ్రామంలోని కోట గోపి కుటుంబాన్ని పరామర్శించారు. బక్కయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. బక్కయ్య మరికొంత కాలం జీవించాల్సి ఉండగా తీవ్ర అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కోట గోపిని సీపీఎం పార్టీకి అంకితం చేయడంలో ఆయన తల్లిదండ్రుల త్యాగం గొప్పదని పేర్కొన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి పార్టీ జిల్లా స్థాయి నాయకుడిగా గోపి ఎదిగి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తున్నారని అన్నారు.నరసింహులగూడెం గ్రామంలో అనేక ఘర్షణలు, ఇబ్బందులు ఉన్నప్పటికీ పార్టీ కోసం కోట గోపి పనిచేసేలా ఆయన తల్లిదండ్రులు అందించిన ప్రోత్సాహం అభినందనీయమన్నారు. బక్కయ్య మృతికి సీపీఎం రాష్ట్ర కమిటీ పక్షాన సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంచం ఇందిర నరసయ్య, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, జూలకంటి విజయలక్ష్మి, షేక్ సైదా, వట్టెపు సైదులు, మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, మండల కమిటీ సభ్యులు స్టాలిన్ రెడ్డి, చంద్రయ్య, కృష్ణారెడ్డి, సోమపొంగు నరసయ్య, నరసింహులగూడెం శాఖ కార్యదర్శి మార వెంకట్రెడ్డి, ఉపసర్పంచ్ మొగిలిచర్ల సీతారాములు, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

## గ్రామకంఠం నక్షబాట సమస్యపై పరిశీలన

**నాంపల్లి,సెప్టెంబర్,10(విజన్ ఆంధ్ర):**



మండల పరిధిలోని మల్లపురాజుపల్లిలో గురువారం చేపట్టిన రీ-సర్వేలో సర్వే నంబర్ 45కు సంబంధించి నెలకొన్న గ్రామకంఠం రెండెకరాల నక్షబాట సమస్య పరిష్కారానికై మండల తహసీల్దార్ అంబటి ఆంజనేయులు, గ్రామ రైతులతో ముఖాముఖి చర్చించారు. రీ సర్వేలో భాగంగా భూముల హద్దులు, విస్తీర్ణం, రికార్డుల్లో నమోదైన వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.ఈ క్రమంలో గ్రామకంఠం రెండెకరాల నక్షబాట రెవెన్యూ అధికారుల దృష్టికి రావడంతో సంబంధిత రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. రికార్డుల్లో తేడాలను గుర్తించి పరిష్కరించేందుకు శాశ్వత చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూ సమస్యలు ఉన్న వారు సంబంధిత అధికారులను సంప్రదించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఎక్స్ పోజర్ విజిట్

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10 విజన్ ఆంధ్ర**



దివ్యాంగ విద్యార్థులను ఎక్స్పోజర్ విజిట్ కు తీసుకెళ్లిన సమగ్ర శిక్ష ఉద్యోగులు.!విద్యార్థులు కొత్త ప్రదేశాలను సందర్శించి వివిధ అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకొని వారిలో సామాజిక అవగాహన కల్పిం చడమే ఎక్స్పోజర్ విజిట్ ప్రధాన ఉద్దేశమని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. ఈ మేరకు గురువారం సమగ్ర శిక్ష యాదాద్రి భువన గిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం ద్వారా జిల్లాల ోని అన్ని మండలాల నుండి 70మంది ప్రత్యేక అవసరాలు గల (సీడబ్ల్యూ ఎస్ ఎన్) విద్యార్థులకు,36 మంది ఎస్కార్ట్ టీచర్లకు రామోజీ ఫిల్మ్ సిటీలో ఎక్స్పోజర్ విజిట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సమ్మి ళిత విద్యా కోఆర్డినేటర్ పెసరు లింగారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులలో వివిధ అంశాల పట్ల సామాజిక అవగాహన కల్పిం చి ఆత్మ విశ్వాసం, స్వతంత్రత, సమాజంలో కలిసి మెలిసి ఉండే నైపుణ్యాలను పెంపొందిం చడమే ఎక్స్పోజర్ విజిట్ ప్రధాన ఉద్దేశమన్నారు.అదే విధంగా సీడబ్ల్యూ స్ఎన్ విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పిస్తూ వారిని సమాజంలో అన్ని కార్య క్రమాల్లో భాగస్వాములు చేయడమే సమగ్ర విద్యా లక్ష్యమన్నారు.ఈ సందర్భంగా రామోజీ ఫిల్మ్ సిటీలో అనేక రకాల పార్కులు, సినిమా షూటింగ్ విశేషాలు చూసి విద్యార్థులు అమితానందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, షాజహాన్, జ్యోతి,సంధ్యారాణి, సుధామణి,శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, రాంచందర్,కేర్ గివర్లు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పెద్దమ్మతల్లి బోనాలు

**మర్రిగూడ, సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర)**



మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తానేదారిపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మతల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు .గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బోనాల వేడుకల్లో గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామం మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రాంరెడ్డిపల్లి సర్పంచ్ లపంగి నరసింహా,ఉప సర్పంచ్ పొగాకు సైదులు, వార్డు సభ్యులు భీమనగోని యాదయ్య, పొగాకు జంగయ్య, ఎర్రయ్య, పాముల యాదయ్య, బండి హనుమంతు, నాగయ్య పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన శిక్షణ కార్యక్రమం

**మునుగోడు, సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర)**



మునుగోడు మండల పరిధిలోని పులిపల్పుల రైతు వేదికలో రైతులకు ఆత్మ ఆర్పిఎల్ ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం గురువారం రోజున నిర్వహించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని శాస్త్రవేత్తలు ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు అధికారులు చెప్పే సలహాలు సూచనలు పాటిస్తూ నాణ్యమైన ఉత్పత్తులు పండించాలని అన్నారు, ప్రకృతి వ్యవసాయం చేసే రైతు జక్కలి వెంకటేష్ మాట్లాడుతూ, రైతులు భావితరాలు ఆరోగ్యంగా ఉండాలంటే రైతులు ప్రకృతి వ్యవసాయం కచ్చితంగా చేయాలని విషపూరితము లేని ఆహారము పండించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు, పురుగుమందులు వాడకూడదని కషాయాలను వాడాలని కషాయాలు తయారు చేసుకునే విధానం పైన రైతులకు అవగాహన కల్పించారు, బీజామృతం, విత్తన శుద్ధి చేసుకోవచ్చు. ఘనజీవామృతము,ద్రవ జీవామృతం, వేప గింజల కషాయం, దశపత్రికషాయము,అగ్ని అస్త్రం, వావిలాకు కషాయము,వంటి కషాయాల పై రైతులకు అవగాహన కల్పించారు, ఈ కషాయాలను పంటల పైన పిచికారి చేసుకున్నట్లయితే రసం పించి పురుగులు నివారించవచ్చని సూచించారు, ప్రస్తుత బెట్ట పరిస్థితులలో పత్తి పంటను ఎలా కాపాడుకోవాలో రైతులకు అవగాహన కల్పించారు,వరి పత్తి పంట పొలాలను క్షేత్ర సందర్శన చేసి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో. చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటీ నారాయణ, సర్పంచ్ కుంభంపాటీ జ్యోతి వెంకటేశ్వర్లు,ఏఈఓ మాదిగోని నరసింహ, రైతులు చివర్ల పాపయ్య, బొల్లం సైదులు, ఖమ్మంపాటి వెంకటయ్య, వెంకన్న, వరంగశీటి వెంకటయ్య, రవీందర్ రెడ్డి,పంతంగి వెంకటేశ్వర్లు, తదితరులు, పాల్గొన్నారు.

## షీ టీమ్స్ అవగాహన సదస్సు.

**తిరుమలగిరి, సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర)**



తిరుమలగిగి పట్టణపోలీస్ స్టేషన్ పరిధిలోని అనంతారం ఆదర్శ పాఠశాల ఒకళాశాల లో గురువారం సూర్యాపేట జిల్లా షీ టీమ్ మరియు భరోసా కేంద్రం బృందం సంయుక్తంగా ' పోలీస్ అక్క' మరియు షీ టీమ్స్ లపై విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా సూర్యాపేట షీ టీమ్ ఎస్ఐ జి. నీలిమ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. బాలికలు, మహిళల భద్రత కోసం తెలంగాణ పోలీస్ శాఖ అందిస్తున్న సేవలపై ఆమె వివరించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి, చిన్న పిల్లలపై జరిగే లైంగిక, మానసిక వేధింపులను అడ్డుకోవడం, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, మంచి స్పర్శ, చెడు స్పర్శల మధ్య తేడాలను గుర్తించాలి, సామాజిక మాధ్యమాలను ఉపయో గించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటి ప్రభావం, సమాజంలో ధైర్యంగా ఎలా ఎదురొదగాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా వేధింపులు ఎదురైతే వెంటనే 112 సూర్యాపేట షీ టీమ్ వాట్సాప్ నంబర్ 8712686056 షీ టీమ్స్ మరియు పోలీసులను ఎలా ఆశ్రయించాలో విద్యార్థినులకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్సంజీవ్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయ బృందం ,షి టీమ్ హెడ్ కానిస్టేబుల్ పి.రాజేందర్ రెడ్డి , హెడ్ కానిస్టేబుల్ డి.యాదగిరి, మహిళా హెడ్ కానిస్టేబుల్ కె. కవిత , భరోసా సెంటర్ కౌన్సిలర్ పవిత్ర, భరోసా సెంటర్రిసెప్షన్ కిరణ్మయి పాల్గొన్నారు.

## ఘనంగా సీమంతాలు ,అక్షరాభ్యాసాలు అన్నప్రసాదాల నిర్వహణ

**తిరుమలగిరి సాగర్, సెప్టెంబర్10 (విజన్ ఆంధ్ర):**



మండలంలోని జాల్ తాండాలో ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో పోషణమాసంలో బాగంగాఅంగన్వాడీ టీచర్ అచ్చమ్మ ఆద్వర్యంలో గురువారం ,అక్షరభ్యాసాలు , సీమంతాలు. అన్న ప్రసాదాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి టీచర్లు గర్భిణీల చిన్నారులకు అవసరమైన సూచనలు. చిన్నారుల ఆరోగ్యం పోషకాహారం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు ఆరు నెలలు పూర్తయిన చిన్నారులకు తొలిసారిగా ఆహారాన్ని అందించి అన్న ప్రసాద నిర్వహించిపూర్వ ప్రాథమిక విద్యనభ్యసించే చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు.గర్భిణీ స్త్రీలకు చీరలు, పూలు, పండ్లు, గాజులతో వైభవంగా సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ.తల్లులు, బిడ్డల ఆరోగ్య సంరక్షణ కోసం అంగన్వాడీలో అందించే పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకుని ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. గర్భిణులు తమకు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుట్టాలంటే పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకున్నప్పుడే అది సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు వెంకాయమ్మ . శృతి అంగన్వాడి టీచర్లు కనకతార , శ్రీదేవి వీరమ్మ సైదమ్మ ,లలిత ,రమాదేవి ,నాగేశ్వరీ , గర్భిణీలు బాలింతలు ,పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## 9వ పోషణ షెడ్యూల్ లాంచింగ్ చేసిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10 విజన్ ఆంధ్ర**



మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 9 వ పోషణ మాసం షెడ్యూల్ లో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అనురాగ్ జయంతి పోస్టర్ లాంచింగ్ చేసి షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలను లైన్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు డిప్యూటీ కలెక్టర్లు.కృతిక.సాత్విక్ జిల్లా సంక్షేమ అధికారి సిహెచ్ .శ్రీనివాస్. జిల్లా వైద్య అధికారి మనోహర్ జిల్లా క్రీడల అధికారి ధనుంజయులు.డిసిఎస్ వో. రోజారాణి..ఏ సి డి పివో యామిని జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది యశోద. సోమేష్. రజాక్. నరేష్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు..

**నూతనకల్, సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర)**



మండల పరిధిలోని గుండ్ల సింగారం అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో సునీత గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లో పిల్లల సంఖ్య 7 నమోదై ఉండగా,కేంద్రంలో ఇద్దరు పిల్లలు మాత్రమే హాజరుకావడంతో అంగన్వాడీ టీచర్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.పిల్లలు ఈరోజు హాజరుకాలేదని అంగన్వాడి టీచర్ ఎంపీడీవోకు సమాధానం ఇచ్చారు. విద్యార్థులకు అందించాల్సిన భోజనం తయారీకి వినియోగించే గ్యాస్ పనిచే యకపోవడంతో పిల్లలకు తన ఇంటి నుంచి భోజనం తీసుకువస్తున్నట్లు టీచర్ తెలిపారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా అంగన్వాడీ సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపీడీవో సూచించారు.పిల్లల హాజరు, వారి సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారికి సూచించారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా వాతావరణంలో జరుపుకోవాలి

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 10 విజన్ ఆంధ్ర



గణేష్ ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పోచంపల్లి ఎస్సై జె. జగన్ సూచించారు. గణేష్ మండ పాల నిర్వాహకులు యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థలు సభ్యులతో సన్నాక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు పొందాలని, మండపాల ఏర్పాటుతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్లు, అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా డీజేలు, లౌడ్‌స్పీకర్లను ప్రభుత్వ నిబంధనల మేరకు వినియోగించాలని, అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, బైక్ స్టంట్లు చేయడం, రెచ్చగొట్టే నినాదాలు చేయడం నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వదంతులు, ధృవీకరించని సమాచారాన్ని ప్రచారం చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్సై జె. జగన్ సూచించారు.

## ఐలమ్మ స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకం

భువనగిరి సెప్టెంబర్ 10(విజన్ ఆంధ్ర):




తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ 41వ వర్ధంతి తీరం దాసు గోపి హాల్ లో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ చమట మాది, చేను మాది, పంట మాది, మా బతుకులపై మీ పెత్తనం ఏంది? అని దోపిడి దొరలకు ఎదురు తిరిగి వీరవనితగా నిలిచిన మన ఐలమ్మ నేటి మహిళలకు స్ఫూర్తిదాయకం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం , భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం, ధరలకు, దేశ్ముకులకు వ్యతిరేకంగా పోరాడింది. ఐలమ్మది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం చాకలి వృత్తి వారికి ఆధారం. విసునూరు దేశ్ముఖ్, రజాకారుల అరాచకాలపై ఎర్రజెండా పట్టి ఎదురు తిరిగింది అని,చుట్టుపక్కల ప్రజలను చైతన్య పరిచి నైజాం అరాచకాలను తిప్పి కొట్టడానికి ధైర్యంతో ముందుకెళ్లిన వీరనారి చిట్యాల ఐలమ్మ వారి స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో ప్రజలను ఏకం చేసి పోరాటం చేయడమే వీరనారి ఐలమ్మకు ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా భువనగిరి పట్టణ అధ్యక్షురాలు మాయ రాణి, ఎన్ పి ఆర్ డి జిల్లా నాయకురాలు కొత్త లలిత, అయిదు నాయకురాలు బండారు నవనీత , పద్మావతి,మల్లెల భాను శ్రీ, జి .రిషిక, సహస్ర, నికిత, సింధు తదితరులు పాల్గొన్నారు.

## జ్వరాల బారిన గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 10 విజన్ ఆంధ్ర:



మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు వైరల్ ఫీవర్స్ బారిన పడ్డారు.పాఠశాలలో 8వ తరగతి చదువతున్న 15 మంది విద్యార్థులకు గత రెండు రోజులుగా జ్వరాలు పట్టడంతో తోటి విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. మరి కొంతమంది విద్యార్థులకు గజ్జి,తామర, జలుబు వంటి వ్యాధులు ఆవరించినట్లు తెలిసింది.జ్వరాల బారిన పడ్డ విద్యార్థులను పాఠశాల సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఒకేసారి 15 మందికి గత రెండు రోజులుగా జ్వరాలు రావడంతో ప్రభుత్వ వైద్య ఆసుపత్రి డాక్టర్ జ్యోత్స్న సమక్షంలో సిబ్బంది గిరిజన గురుకుల పాఠశాలలను సందర్శించి వైద్య సేవలు అందిస్తున్నారు.అవసరమున్న వారికి మందులను పంపిణీ చేశారు.జ్వరం బారిన పడ్డ విద్యార్థులతో పాటు పాఠశాల విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి వైరల్ ఫీవర్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ జోత్స్న సలహాలు సూచనలు ఇచ్చారు.కాచి చల్లార్చిన నీళ్లను తాగాలన్నారు. ఈగలు వాలిన ఆహారం తీసుకుంటే వాంతులు విరేచనాలు అవుతాయన్నారు. దోమల కుట్టకుండా జాగ్రత్త పడాలన్నారు.భూమిపై నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. మండలంలో ఉన్న వివిధ వసతి గృహాల విద్యార్థులను వారానికోసారి సందర్శించి వైద్య పరీక్షలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. అవసరం ఉన్నవారికి మందులను అందజేస్తున్నామన్నారు.

## ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం..

తిరుమలగిరి సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర)



తెలంగాణ తొలి భూపోరాటంలో పేదల పక్షాన నిలిచి, భూస్వాములు, పెత్తందారులు, రజాకార్ల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, మున్సిపాలి చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిజాం పాలనలో భూస్వాములు, పెత్తందారుల దోపిడీ, అణచివేతకు గురవుతున్న పేద ప్రజల పక్షాన ఐలమ్మ ధైర్యంగా నిలిచారని కొనియాడారు. దొరలు, రజాకార్ల ఆగడాలను ఎదిరించి బడుగు, బలహీన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆమె సాగించిన పోరాటం చారిత్రాత్మకమన్నారు. ఐలమ్మ పోరాటం ఒక వర్గానికే పరిమితమైనది కాదని, అణగారిన వర్గాల హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం సాగిన ఉద్యమానికి ప్రతీక అని పేర్కొన్నారు.ఎన్ని కష్టాలు, ఒత్తిళ్లు ఎదురైనా హక్కుల కోసం ఐలమ్మ ధైర్యంగా పోరాడారని అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరంతో పాటు భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. దొరల నిరంకుశత్వం, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుల ఉద్యమ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ కోమ్మినేని సతీష్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోవిందమ్మ రవీందర్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఏఈని సన్మానించిన నాయకులు

భువనగిరి సెప్టెంబర్ 10(విజన్ ఆంధ్ర):



అంబేద్కర్ స్టడీ సెంటర్ ను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించిన ఎస్ ఈ, నాయకులుయాదాద్రి భువనగిరి జిల్లా పంచాయతీ రాజ్ శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్ ను గురువారం భువనగిరి కార్యాలయంలో ప్రజా సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం భువనగిరి సింగన్న గూడెం లో నిర్మిస్తున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్టడీ సెంటర్ ను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. మిగిలిపోయిన పనులు పూర్తి చేసి, అంబేద్కర్ స్టడీ సెంటర్ ను ప్రారంభించడానికి కృషి చేయాలని ఎస్ ఈ కాంట్రాక్టర్ మరియు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ భువనగిరి డివిజనల్ ఇంజనీర్ ప్రసాద్, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ /ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బండారు రవివర్ధన్, సామాజిక ప్రజా సంఘాల నాయకులు బర్రె సుదర్శన్, కొడారి వెంకటేష్, నల్ల కృష్ణ, పంచాయతీ రాజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సీమంతాలు ,అక్షరాభ్యాసాలు అన్నప్రసాదాల కార్యక్రమాలు

తిరుమలగిరి సాగర్, సెప్టెంబర్10 (విజన్ ఆంధ్ర):



మండలంలోని జాల్ తాండాలో ఒకటవ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమాసంలో బాగంగాఅంగన్వాడీ టీచర్ అచ్చుమ్మ ఆధ్వర్యంలో గురు వారం ,అక్షరభ్యాసాలు , సీమంతాలు. అన్న ప్రసాదాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి టీచర్లు గర్భిణీల చిన్నారులకు అవసరమైన సూచనలు. చిన్నారుల ఆరోగ్యం పోషకాహారం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఆరు నెలలు పూర్తయిన చిన్నారులకు తొలిసారిగా ఆహారాన్ని అందించి అన్న ప్రసాద నిర్వహించిపూర్వ ప్రాథమిక విద్యనభ్యసించే చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు.గర్భిణీ స్త్రీలకు చీరలు, పూలు, పండ్లు, గాజులతో వైభవంగా సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ.తల్లులు, బిడ్డల ఆరోగ్య సంరక్షణ కోసం అంగన్‌వాడీలో అందించే పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకుని ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. గర్భిణులు తమకు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుట్టాలంటే పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకున్నప్పుడే అది సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు వెంకాయమ్మ . శృతి అంగన్వాడి టీచర్లు కనకతార , శ్రీదేవి వీరమ్మ సైదమ్మ ,లలిత ,రమాదేవి ,నాగేశ్వరీ , గర్భిణీలు బాలింతలు ,పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## తాడ్వాయి లిఫ్ట్ పంపు మోటార్లు ప్రారంభించిన సర్పంచ్

మునగాల, సెప్టెంబర్10 (విజన్ ఆంధ్ర)

మండల పరిధిలోని తాడ్వాయి గ్రామ శివారులో కవంచి గడ్డ వాగుపై ఏర్పాటు చేసిన లిఫ్ట్ పంపు మోటార్లను గ్రామ సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ బుచ్చిపాపయ్య గురువారం ప్రారంభించారు. అనంతరం లిఫ్ట్ పరిధిలోని వాగును పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాంబాయమ్మ మాట్లాడుతూ.. రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి సహకారంతో మునగాల మొదటి లిఫ్ట్ నుంచి తాడ్వాయి లిఫ్ట్ వరకు లో లెవల్ కాలువ, పైప్‌లైన్ మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతులకు సాగునీటి సమస్యలు లేకుండా అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ వట్యావుల సైదులు, 9వ వార్డు సభ్యులు జిల్లేపల్లి సుమన్, కొండమీది లక్ష్మీనారాయణ, రైతులు వల్లోజ్ శీను, చిర్ర శీను, పరెడ్డి శ్రీనివాసరెడ్డి, విరబోయిన సైదులు, బెల్లి మధు, సతీష్, దేశగాని శేఖర్, పంపు ఆపరేటర్ సోమపంగు గోపి తదితరులు పాల్గొన్నారు.



## కోదాడలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**కోదాడ, సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర):**



కోదాడ పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను గురువారం కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ?పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులతో కలిసి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం నాడు భూస్వాములకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన విరోచిత పోరాటం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోదాడ రజక సంఘం అధ్యక్షుడు సట్టు ఎల్లయ్య, కౌన్సిలర్ తోట శ్రీను, ఉపాధ్యక్షుడు సట్టు నాగేంద్ర, సురేష్, సతీష్, పిల్లుట్ల కిష్టయ్య, జక్కుల శివ,శేఖర్, వీర్యయ, లింగయ్య,సింహా చలం,భాస్కర్,భూమా శ్రీను రజక సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పురప్రముఖులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి

**అనంతగిరి, సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర):**

శాంతియుత వాతావరణంలో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని అనంతగిరి ఎస్ఐ ఏడుకొండలు సూచించారు.గురువారం మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్లో వినాయక మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండపానికి పోలీసు అనుమతి తప్పనిసరని,విద్యుత్ ప్రమాదాలు జరగ కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.డీజేలకు అనుమతి లేదని,నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకుంటూ పోలీసు శాఖకు సహకరిం చాలని,అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ముందుగానే రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలని సూచిం చారు.ఈ సందర్భంగా పలువురు మండప నిర్వాహకులు,వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా,భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తామని,పోలీసు శాఖకు పూర్తిగా సహకరిస్తామని తెలిపారు.శాంతిభద్రతలకు భంగం కలగకుండా చూసుకుంటామని, యువతను చైతన్యపరిచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మత సామరస్యాన్ని కాపాడుతూ అందరూ కలిసి పండుగను విజయవంతం చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు,పోలీసు సిబ్బంది,మండలంలోని వివిధ గ్రామాల వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కిశోర్ కుమార్ పరామర్శ

**అడ్డగూడూరు సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర):**



అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కోక బిక్షం తల్లి కోక సోమక్క ఇటీవల మృతి చెందగా గురువారం వారి కుటుంబ సభ్యులను తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ధర్మేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, నాయకులు వెంకట్ రెడ్డి, రవి, జనార్దన్ రెడ్డి, సైదులు, లోకేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య యాదవ్ భ్రమలో నుంచి బయటకు రావాలి

## వైశ్య సంఘ ఎన్నికలను రాజకీయాలకు ముడిపెట్టడం హాస్యాస్పదం

## వైశ్య సంఘ ఎన్నికలను రాజకీయాలకు ముడిపెట్టడం హాస్యాస్పదం

## అవి కుల సంఘ ఎన్నికలే. ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేదు

## రాయపూడి వెంకటనారాయణ

**కోదాడ, సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర):**



వైశ్య సంఘానికి జరిగిన ఎన్నికలను రాజకీయ పార్టీలకు, రాజకీయ నాయకుల గెలుపోటములకు ముడిపెట్టి మాట్లాడటం మల్లయ్యకు ఉన్న రాజకీయ భ్రమకు నిదర్శనమని కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష అభ్యర్థి రాయపూడి వెంకటనారాయణ ఘాటుగా విమర్శించారు. "అవి కుల సంఘానికి జరిగిన ఎన్నికలు.. ఏ రాజకీయ పార్టీకి జరిగిన ఎన్నికలు కావు. మా వైశ్య సంఘానికి జరిగిన ఎన్నికలను కాంగ్రెస్ పార్టీతోనో, ఇతర రాజ కీయ పార్టీలతోనో ముడిపెట్టడం మీ ఊహ మాత్రమే" అని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉత్తమ్--పద్మావతి ఓటమికి వైశ్య సంఘ ఎన్నికలు పునాది వేశాయని మల్లయ్య చేసిన వ్యాఖ్యలపై వెంకటనారాయణ తీవ్రంగా స్పందించారు. "వైశ్య సంఘ ఎన్నికల ఫలితాలను చూసి రాజ కీయ భవిష్యత్తులు నిర్ణయించేంత పెద్ద రాజకీయ సమీకరణం అక్కడ ఏమీ జరగలేదు. అది మా కుల సంఘానికి సంబంధించిన అంతర్గత ఎన్నిక. దానికి రాజకీయ రంగు పులమడం పూర్తిగా హాస్యాస్పదం" అని అన్నారు.

**మీ భ్రమే.. వాస్తవం కాదు..**

మల్లయ్య వ్యాఖ్యలు వాస్తవ పరిస్థితులకు ఏమాత్రం పొంతనలేని విధంగా ఉన్నాయని వెంకటనారాయణ అన్నారు. రాజకీయాలకు, కుల సంఘ ఎన్నికలకు మధ్య సంబంధం ఉందన్నట్టుగా మాట్లాడటం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని మండిపడ్డారు.మల్లయ్య గారూ.. ఇది మీ భ్రమ మాత్రమే. కుల సంఘ ఎన్నికలను రాజకీయ ఎన్నికలుగా చిత్రీకరించి, ఒక పార్టీ ఓటమికి పునాది పడిందని చెప్పడం మీ రాజకీయ ఊహకు నిదర్శనం. ముందుగా వాస్తవ పరిస్థితులను తెలుసుకోండి. ఆ తర్వాత మాట్లాడండి" అని వెంకటనారాయణ కౌంటర్ ఇచ్చారు.

**కుల సంఘాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలి..**

ఆర్యవైశ్య సంఘ ఎన్నికల్లో సభ్యులు తమ సంఘ అభివృద్ధి, సంక్షేమం, ఐక్యత వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు. ఇందులో ఏ రాజకీయ పార్టీ జోక్యం లేదని, ఎవరి రాజకీయ భవిష్యత్తును నిర్ణయించడానికి ఈ ఎన్నికలు జరగలేదని స్పష్టం చేశారు.కుల సంఘ ఎన్నికలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవాలనే ఆలోచన మానుకోవాలని హితవు పలికారు.కుల సంఘం అంటే కుల సభ్యుల సంక్షేమం కోసం పనిచేసే వేదిక. దాన్ని రాజకీయ పార్టీల గెలుపోటములతో ముడిపెట్టడం ద్వారా సంఘాన్ని కూడా రాజకీయ వివాదాల్లోకి లాగుతున్నారని విమర్శించారు.

**ఇకనైనా భ్రమలు వీడండి..**

ఇకనైనా ఊహాగానాలు, భ్రమల ఆధారంగా వ్యాఖ్యలు చేయకుండా వాస్తవా లను గుర్తించాలని వెంకటనారాయణ సూచించారు.రాజకీయాలను రాజకీయాలుగానే చూడండి.. కుల సంఘ ఎన్నికలను కుల సంఘ ఎన్నిక లుగానే చూడండి. ప్రతి విషయాన్నీ రాజకీయ కోణంలో చూడటం మానుకోండి. భ్రమల్లో ఉండకుండా ఇకనైనా నిజ జీవితంలోకి రండి. వాస్తవాలను అర్థం చేసుకుని మాట్లాడితే మంచిది" అని మల్లయ్యకు వెంకటనారాయణ సూచించారు.వైశ్య సంఘ ఎన్నికలను రాజకీయ పార్టీలకు ఆపాదిస్తూ చేసే వ్యాఖ్యలను ఆర్యవైశ్య సమాజం నమ్మబోదని ఆయన అన్నారు. సంఘ ఎన్నికలను రాజకీయ యుద్ధంగా చిత్రీకరించే ప్రయత్నాలు ఎంత చేసినా వాస్తవం మాత్రం మారదని రాయపూడి వెంకటనారాయణ స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్..

**నూతనకల్, సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర)**

బిఆర్ఎస్ అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్,మాజీ పిఏసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న లను గురువారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులు చేయడం హేయమైన చర్యని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు తమ పోరాటాలను కొనసాగిస్తామని హెచ్చరించారు.

## అసెంబ్లీ సమావేశాల వేళ బిఆర్ఎస్వి నేతల ముందస్తు అరెస్టులు

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 10(విజన్ ఆంధ్ర ):**



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న తరుణంలో, విద్యార్థి సమస్యలపై నిరసన తెలపకుండా ఉండేందుకు బిఆర్ఎస్వి నాయకులను పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టు చేశారు.అర్ధరాత్రి నుంచే పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టడంపై ప్రతిపక్ష నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ వాతా వరణాన్ని తలపిస్తోందని విమర్శించారు. పరిపాలన చేతకాక, ప్రశ్నించే ప్రతిపక్షాలు,విద్యార్థి సంఘాల గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.ఈ ముందస్తు అరెస్టులపై బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ గౌడ్, వార్డు మెంబర్ నడింపల్లి నరేష్, అలాగే బిఆర్ఎస్ యువజన నాయకుడు వాడపల్లి నవీన్ స్పందిస్తూ--- "ఎన్ని అరెస్టులు చేసినా విద్యార్థి సమస్యల కోసం నిలబడతాం, ప్రభుత్వంపై పోరాటం ఆపేది లేదు" అని స్పష్టం చేశారు.

## ఆర్యవైశ్య సంఘం ఎన్నికల ఫలితాలు కోదాడలో కాంగ్రెస్ పతనానికి నాంది

**కోదాడ, సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర):**



నిన్న జరిగిన ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో ఘన విజయం సాధించిన పైడ మర్రి నారాయణరావు ని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ... ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో పైడిమర్రి నారా యణ రావు సాధించిన గెలుపు, కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఉత్తమ్ పద్మావతిల ఓటమికి పునాది వేసిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కోదాడ నియోజకవర్గంలో కొనసాగుతున్న అరాచక, అకృత్య, అవినీతి పరిపాలనకు వ్యతిరేకంగా వ్యాపార వర్గాలు ఇచ్చిన స్పష్టమైన తీర్పే ఈ విజయానికి నిలువెత్తు నిదర్శనమని ఆయన విమర్శించారు. ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో వ్యాపార వర్గాలు ఇచ్చిన ఈ తీర్పు, రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి, ఉత్తమ్ పద్మావతికి ఎదురుకాబోయే ఘోర పరాభవానికి ప్రత్యక్ష నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు.

## కురుమ సంఘం అధ్యక్షుడిగా బీరుమల్లు

**అడ్డగూడూరు, సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర):**



పట్టణ కేంద్రంలోని మల్లికార్జున కురుమ సంఘం నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏనుగు బీరుమల్లు, ఉపాధ్యక్షులుగా బండి మహేష్, ప్రధాన కార్యదర్శిగా నోముల ఉపేందర్, సహాయ కార్యదర్శిగా ఆసర్ల రమేష్, కోశాధికారిగా చిన్నం రాములు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనం గా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం పెద్దలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

**గట్టుప్పల్, సెప్టెంబరు 10 (విజన్ ఆంధ్ర):**



బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు విరమల్ల రాజుపై దాడి చేసిన నిందితులను అరెస్ట్ చేయడంలో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు గట్టుప్పల్ పోలీస్‌స్టేషన్ ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. వారం రోజుల క్రితం దాడి జరిగినా ఫిర్యాదు చేసినప్పటికీ నిందితులపై చర్యలు తీసుకోకపోవడంపై నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీకి అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీంతో కొద్దిసేపు పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న చండూరు సీఐ రాము, ఎస్‌ఐ శివకుమార్ అక్కడికి చేరుకుని బీజేపీ నాయకులతో చర్చించారు. బాధ్యులపై త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నాయకులు ధర్నా విరమించారు. కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్, భవనం మధుసూదన్‌రెడ్డి, బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, పిన్నింటి నరేందర్‌రెడ్డి, చిలువేరు దుర్గయ్య, సుర్వీ రాజు, రాజేందర్ నాయక్, జక్కలి రాజు, భూతరాజు శ్రీహరి, అశోక్‌గౌడ్, అన్నేపర్తి యాదగిరితో పాటు జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులఆనందం

**కేతపల్లి సెప్టెంబర్ 10:(విజన్ ఆంధ్ర)**



అర్హులైన నిరుపేదల సొంత ఇంటి కలను నిజం చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి అన్నారు. కేతపల్లి మండలంలోని ఇప్పలగూడెం గ్రామంలో ఆవుల పావని సుధాకర్ దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు తధానంతరం మాట్లాడుతూ .తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా నకిరేకల్ నియోజకవర్గంలో మొదటి విడుతలో ప్రియతమ నేత ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం 3500 ఇండ్లు మంజూరు చేయించగా 80శాతం పూర్తి అయ్యాయని,రెండో విడతలో మరో 2000 ఇండ్లను కేటాయించడంజరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు.అధికారం చేపట్టిన 24 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సులు అమలు చేయడంతో పాటు సన్న వడ్లు పండించిన రైతులకు కింటాకు 500 రూపాయలు బోనస్ అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల భాగంగా మహిళలకు బస్సులను కొనుగోలు చేయించి వారిని యజమానులుగా చేయడం జరిగిందని గుర్తు చేశారు.అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆదరించి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో. మండల పార్టీ అధ్యక్షులు ఎడ్ల ప్రవీణ్ గ్రామ శాఖ అధ్యక్షుడు సైదులు విక్రమ్ రామచంద్రు సైదిరెడ్డి లింగారెడ్డి మల్లయ్య పాల్గొన్నారు.

## మహిళా అదృశ్యం

తిరుమలగిరి సాగర్ సెప్టెంబర్ 10(విజన్ ఆంధ్ర) మండలంలోని చెంచువాని తండాకు చెందిన సీలం ఆదెమ్మ (36)అను మహిళా అదృశ్యమయ్యారు. ఈ నెల 8న తన భర్త శ్రీను తో గొడవ జరగడంతో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయారు. అప్పటి నుంచి ఆమె ఆచూకీ లభించకపోవడంతో ఆమె భర్త సీలం శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిరుమలగిరి సాగర్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.ఆదెమ్మ ఆచూకీ తెలిసిన వారు ఎస్సై వీరశేఖర్ 8712670199 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలను నిర్వహించాలి

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్10(విజన్ ఆంధ్ర); వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించాలని పెద్దవూర ఎస్.ఐ గోపాల్ రావు సూచించారు.గురువారం పెద్దవూర పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు,ప్రజలు,గణేష్ మండపాల నిర్వాహకులతో ఉత్సవాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ గణేష్ మండపాల ఏర్పాటు, నిర్వహణతో పాటు ఉత్సవాల సమయంలో పాటించాల్సిన నిబంధనలు, భద్రతా చర్యలు,ట్రాఫిక్ నియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణపై నిర్వాహకులకు అవగాహన కల్పించారు. గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకునే ముందు సంబంధిత అధికారుల నుంచి తప్పనిసరిగా అనుమతులు పొందాలని సూచించారు.మండపాల వల్ల ప్రజల రాకపోకలకు, ట్రాఫిక్‌కు,అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యుత్ కనెక్షన్లు,వైరింగ్, మండపాల నిర్మాణంలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.లౌడ్‌స్పీకర్లు,డీజేలు,ఇతర సౌండ్ సిస్టమ్‌లను నిర్దేశిత నిబంధనలు,సమయ పరిమితులకు లోబడి మాత్రమే వినియోగించాలని తెలిపారు.మండపాల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిర్వాహకులు బాధ్యత వహించాలని,ఎలాంటి వివాదాస్పద,రెచ్చగొట్టే లేదా చట్టవిరుద్ధ కార్యక్రమాలకు అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. భక్తిశ్రద్ధలతో సోదర భావంతో ఉత్సవాలను నిర్వహించాలని,పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంక్‌బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలి

**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 10(విజన్ ఆంధ్ర ):**

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాడిన చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని హుజూర్‌నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద పట్టణ లాండ్రీ షాప్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షుడు ఇందిరాల నరసయ్య అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఇందిరాల నరసయ్య మాట్లాడుతూ.. భూస్వాములు, దేశముఖుల దోపిడీకి వ్యతిరేకంగా, తాను పండించిన పంటను కాపాడుకునేందుకు చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తినిచ్చిందన్నారు. సామాన్య మహిళగా ఉండి అన్యాయాన్ని ఎదిరించి ధైర్యంగా పోరాడిన ఐలమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. మహిళలు ఐలమ్మ పోరాట స్ఫూర్తితో దౌర్జన్యాలు, అన్యాయాలను ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.చాకలి ఐలమ్మకు సముచిత గౌరవం కల్పించేందుకు హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జనగామ జిల్లాకు చాకలి ఐలమ్మ జిల్లాగా నామకరణం చేయాలని, పాలకుర్తిలో ఆమె పేరుతో స్మృతివనం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలను కోరారు. ఐలమ్మ పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేసేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఆమె త్యాగాలు, పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో దుగ్గి బ్రహ్మం, రేపాకుల మురళి, వడ్డాణపు శ్రీనివాస్, అలవాల ఉపేందర్, ఇందిరాల రాంబాబు, అలవాల అంజి, ఇందిరాల శ్రీనివాస్, వడ్లనపు నరసింహారావు, దుగ్గి నరసింహారావు, ఇందిరాల పిచ్చయ్య, చెరుకు రామారావు, చిక్కుళ్ళ తిరపయ్య, పగిళి నారాయణ, ఆళ్ల నాగేశ్వరరావు, రేపాకుల వీరస్వామి, యాదగిరి, పిన్నపు వెంకటరెడ్డి, సురభి కోటయ్య, పోతుల చంటి, మీరా, ఇంద్రాల రవి, సిలువేరు శ్రీనివాస్, పాశం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ జెడ్పీటిసి మోతిలాల్ నాయక్

**పాలక వీడు సెప్టెంబర్10 (విజన్ ఆంధ్ర):**



గురువారం నాడు తెలంగాణ అసెంబ్లీలో తెలంగాణ శాసనమండలి సభ్యులు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పాలకీడు మాజీ జడ్పీటీసీ మోతిలాల్ నాయక్, కౌన్సిలర్ మనోజ్ నాయక్, పాలకీడు యన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షుడు సందీప్ నాయక్లు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిశారు.

## యరగాని సోనీకి కాళోజి నంది అవార్డు

**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 10(విజన్ ఆంధ్ర ):**




హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన యువ న్యాయవాది, నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ యరగాని సోనీ ప్రతిష్టాత్మక కాళోజి నంది అవార్డును అందుకున్నారు.కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని కాళోజి తెలంగాణ జూనియర్ లేడీ అడ్వకేట్ అసోసియేషన్, కాళోజి తెలంగాణ జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో హనుమకొండలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. జూనియర్ న్యాయవాదిగా ఆమె కనబరిచిన ప్రతిభ, వృత్తిపట్ల అంకితభావాన్ని గుర్తించి కమిటీ ఏకగ్రీవంగా సోనీని అవార్డుకు ఎంపికచేసింది.ఈ సందర్భంగా సోనీ తల్లిదండ్రులు యరగాని సత్యనారాయణ గౌడ్, ఉమా, కుటుంబ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు. న్యాయవాద వృత్తిలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**మర్రిగూడ, సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర):**

మండల పరిధిలోని ఖుదబక్ష్ పల్లి గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది.మర్రిగూడ ఎస్.ఐ బి. రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 6న మర్రిగూడ మండలం ఖుదబక్ష్ పల్లి గ్రామంలో ద్విచక్ర వాహనాన్ని ఓ స్విఫ్ట్ డిజైర్ కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లోయపల్లి గ్రామానికి చెందిన సిలువేరు అనిల్ తండ్రి మల్లేశం తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అప్రమత్తమై మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రుడిని హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ గత నాలుగు రోజులుగా చికిత్స పొందుతూ ఆయన గురువారం తుదిశ్వాస విడిచారు. మృతుని అన్న సిలివేరురాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేశారు. ప్రమాదానికి ప్రధాన కారణమైన స్విఫ్ట్ కారు డ్రైవర్ ఇస్కిల్ల కిరణ్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తును ముమ్మరం చేసినట్లు ఎస్.ఐ బి. రాంబాబు వెల్లడించారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుండాల నర్సింహా భార్య లావణ్య మృతి

**రామన్నపేట, సెప్టెంబర్ 10(విజన్ ఆంధ్ర )**

మండలంలో దుబ్బాక గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుండాల నర్సింహా భార్య లావణ్య అకస్మకంగా మృతి చెందారు , విషయం తెలుసుకున్న, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమని, ఉద్దీపన చైర్మన్ వేముల పుష్కక్క విచ్చేసి, లావణ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు,ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గంగుల వెంకట్ రాజీ రెడ్డి, నాయకులు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, జెల్లావెంకటేశం,ఎండి, జమీర్ఖాన్ పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి వేడుకలు...

**రామన్నపేట, సెప్టెంబర్ 10(విజన్ ఆంధ్ర )**

ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని రామన్నపేట మండల వృత్తి దారుల సంఘం అధ్యక్షుడు కొండూరు శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉద్యమ నాయకురాలు వేముల పుష్ప. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రకార్యదర్శిదైద రవీందర్ హోజరయ్యారి వారు మాట్లాడుతూ, వీరనారి చాకలి ఐలమ్మ సేవలు ఈ సమాజానికి ఎంతో ముఖ్యమని ఆమె చేసిన పోరాటం ఆమె ధైర్య సాహసాలు ఆమె త్యాగం సమాజానికి కీర్తిని గడించింది కాబట్టి నేటి తరం ఆమెను ఆదర్శంగా తీసుకోని ముందుకు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ర్రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆమనగంటి స్వామి, జిల్లా రజక సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, జిల్లా కమిటీ సభ్యులు ముండ్లకొండ రమేష్, మొన్న ఉప్పలయ్య, పట్టణ అధ్యక్షులు అక్కినపల్లి లింగయ్య, మండల కమిటీ సభ్యులు నడిగోడి రమేష్, వివిధ గ్రామాల అధ్యక్షులు నడిగోటి పాండు, ఎలిమినేటి యాదయ్య, గంప సత్తయ్య, యాదగిరి, మాండ మల్లేష్, దామునూరు శ్రీను, మాంద్ర కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.